# కృషితో లక్ష్యసాధన

**సీతమ్మధార:** లక్ష్యసాధనకు విద్యార్థులు కృషి, పట్టుదలతో చదువుకోవాలని గీతం యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య కె.శివరామకృష్ణ సూచించారు. ఈ మేరకు అక్షయ పాత్ర ఫౌండేషన్, వేదిక సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం టీపీటీ కాలనీలో జీవీఎంసీ ఎన్ఎంసీహెచ్ పాఠశాలలోని విద్యార్థులకు సోమవారం నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గీతం విద్యార్థులు ప్రజల నుంచి పాత పుస్తకాలు సేకరించి వాటిని నూతన నోట్ పుస్తకాలుగా తయారు చేసి పేదలకు అందజేయడం అభినందనీయమన్నారు. అక్షయ పాత్ర ఫౌండేషన్ ప్రతినిధి అంబరీషా మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. అనంతరం 750 మంది విద్యార్థులకు నోట్‌పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో జీవీఎంసీ ఉప విద్యాశాఖాధికారిణి ఉషారాణి, అక్షయపాత్ర ప్రతినిధులు వైకుంఠేశ్వరదాస్, పాఠశాల హెచ్ఎం రాంప్రసాద్, సైన్స్ విద్యార్థులు వి.సాగర్, కె.సందీప్, పీఆర్వో రామ్మోహన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



**విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న గీతం యూనివర్సిటీ ఉపకులపతి శివరామకృష్ణ**

సాక్షి Tue, 11 July 2017
epaper.sakshi.com//c/20455458